తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | ఆదివారం | 16 - 08 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 7






# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ప్రజావారధి/మోత్కూరు**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూర్ మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ పార్టీల నాయకులు స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, ఏఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, పీఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ





చైర్మన్ కోమటి మత్స్యగిరి, ట్రాన్స్కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో నాజీ, ఫైర్ ఆఫీసర్ భీముడు, ఎంఈవో సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, ఫోటో ,వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు కోమటి జనార్ధన్, క్లాత్ మర్చంట్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యకుడు అల్లాడి సోమేశ్వర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, సర్పంచులు తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఆవిష్కరించారు.







అవార్డు అందుకుంటున్న పైలెట్ సోమేశ్వర్



అవార్డు అందుకుంటున్న ఈఎంటీ భాస్కర్

# ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంగా (మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు (ఎం)) మండలాల పరిధిలో 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న పైలెట్ లాదినేని సోమేశ్వర్, ఈఎంటీ తొంట భాస్కర్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై అవార్డులు అందుకున్నారు. 108లో ఉత్తమ సేవలంది స్తున్నందుకు గాను వారిని ప్రభుత్వం వైద్యసేవల విభాగంలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా శనివారం యాదాద్రిభువనగిరిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరు మండలానికి అనుసంధానంగా ఉన్న నాలుగు మండలాల ప్రజలకు ఎలాంటి అపద వచ్చినా తమ అంబులెన్స్‌కు కాల్ రాగానే క్షణాల్లో వెళ్లి ప్రమాద బాధితులకు ప్రాథమిక వైద్యం అందించి సమీప ఆస్పత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. తమ సేవలను ప్రభుత్వం గుర్తించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులతో ప్రజలకు మరింత రెట్టింపు సేవలు చేయాలన్న బాధ్యత పెంచిందని చెప్పారు. తమకు అవార్డు రావడం పట్ల జిల్లా వైద్యాధికారి మనోహర్, 108 జిల్లా కోఆర్డినేటర్ ధూపటి మహేష్ కుమార్ అభినందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ పాల్గొన్నారని తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ చైర్మన్ నూనేముంతల విమలవెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు అవిశెట్టి అవిలిమల్లు, కూరెళ్ల శ్రీరాములు, జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మహిళా మండల, పట్టణ అధ్యక్షులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావారధి
తెలంగాణ
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
ఆదివారం





# ఎస్ఎల్ఎన్ఎస్ పెయింట్ యూనియన్ ఆధ్వర్యంలో..

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పాలకేంద్రం సమీపంలో ఎస్ఎల్ఎన్ఎస్ పెయింట్ యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కూరెళ్ల కృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పందుల యాదగిరి, మల్లేష్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటేష్, కార్యదర్శులు సుంకిశాల యాదగిరి, కూరెళ్ల సామేల్, కార్యవర్గ సభ్యులు ఉప్పల రమేష్, కూరెళ్ల రమేష్, కడియం నారాయణ, కూరెళ్ల చిన్న, కూరెళ్ల మహేష్, కూరెళ్ల కళ్యాణ్, కూరెళ్ల నర్సింహ, కూరెళ్ల ప్రశాంత్, కర్నె క్రాంతి, టింకు, కడియం సైదులు, కూరెళ్ల ప్రశాంత్, పందుల విఘ్నేష్, కూరెళ్ల సంజీవ్, కూరెళ్ల సతీష్, సంజీవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి సోమేశ్వర్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు వారాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వారాల ఆగయ్య, కోశాధికారి కొమ్ము సైదులు, ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, వెంగలి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిరుదు రామకృష్ణ, సలహాదారులు మాసంపల్లి మత్స్యగిరి, సంఘం సభ్యులు వెంకటేశ్వర్లు, మంచె గోవర్ధన్, సోమయ్య, సమ్మయ్య, బిట్ల అశోక్, గణేష్, ఓంప్రకాష్, భరత్, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
16 - 08 - 2026

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మోత్కూరులో ఆ సంఘం కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షుడు బి.యాదిరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఎస్ఎస్‌సీలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు పెన్షనర్స్ సంఘం ద్వారా ప్రథమ రూ.2500, ద్వితీయ రూ.2000, తృతీయ బహుమతి రూ.1500 ఇవ్వాలని నిర్ణయించగా స్థానిక ఉన్నత పాఠశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు కొక్కుల ఉషశ్రీ, పైళ్ల శ్రావ్య, కొక్కుల ఉజ్వలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అడ్డగూడూరు మండలంలో పి.ఉదయశ్రీ(కోటమర్తి), ఇటికాల నవ్య(ఆజీంపేట), డి.ధనశ్రీ (అడ్డగూడూరు), గుండాల మండలంలో సంగి యశోద (వెల్మజాల), మరాటి ప్రత్యూష (సుద్దాల), నర్సింగోజు లక్ష్మీప్రసన్న(గుండాల), ఆత్మకూరు(ఎం) మండలంలో దిగోజు విష్ణు (ఆత్మకూరు), యాస సుధాకర్ రెడ్డి (ఆత్మకూరు), కృష్ణచైతన్య (కూరెళ్ల)లకు బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఏ.వల్లభాయి, జిల్లా ఉపాధ్యక్షుడు అవిశెట్టి అవిలిమల్లు, ఉపాధ్యక్షుడు తొగిటి మనోహరాచారి, ఎస్.యాదగిరిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం



## పాలడుగు స్కూల్ స్టూడెంట్స్‌కు రూ.25 వేల విలువైన షూలు అందజేత

**ప్రజావారధి/మోత్కూరు**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ అంతటి భగవంతు అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.25 వేల విలువైన షూలు అందజేశారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు దివంగత యాస భారతమ్మ, పద్మారెడ్డి జ్ఞాపకార్థం అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యాస నర్సిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంగూరి రమేష్, హెచ్ఎం వెంకటగిరి, పూర్వ విద్యార్థులు ఇటికాల ఆంజనేయులు, బంగారోజు శంకరాచారి, గోశిక వెంకటేశం, సంగు మల్లేశం, గుండు సుభాష్, గొర్ల నరేందర్, గుదే మధుసూదన్, జక్కుల శ్రీశైలం, చిందం నరేందర్, బందెల ఆంజనేయులు, గోశిక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
16 - 08 - 2026



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..
# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొండా శోభ, నల్ల మధు, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు సిహెచ్.సత్యంగౌడ్, పానుగుల విష్ణుమూర్తి, జంగ సతీష్, మొరిగాల వెంకన్న, బందెల శ్రీను, కూరెళ్ల రమేష్, మొరిగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో ఈనెల 17న ప్రజావాణి

ప్రజావారధి/మోత్కూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 17న మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఎంపిడివో బాలాజీ నాయక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి 1 గంటకు నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ దరఖాస్తులను రాతపూర్వకంగా ఇచ్చి, రసీదును పొందవచ్చని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
16 - 08 - 2026

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన



**ప్రజావారధి/మోత్కూరు**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన జరుగుతుందని సర్పంచ్ జిట్ట సైదులు అన్నారు. మోత్కూరు మండలం పాడిచేడు ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల పోటీల విజేతలకు శనివారం జిట్ట ఈదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు జిట్ట రాములు, ప్రాథమిక పాఠశాలలో మెట్టు మల్లమ్మ జ్ఞాపకార్థం కుమారుడు మత్స్యగిరి అందజేసిన బహుమతులను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ యువజన సంఘం, గంగపుత్ర సంఘం, అంగన్‌వాడి కేంద్రం, శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బండ లింగయ్య, బాల నర్సయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంత్ చారి తండ్రి వెంకటాచారి, మాజీ సర్పంచ్ లెల్లెల భిక్షం, హెచ్ఎంలు సంధ్యారాణి, వల్ల భిక్షం, విద్యా కమిటీ చైర్మన్ కోక సబిత, వార్డు మెంబర్లు నల్ల రామనర్సయ్య, జిట్ట నర్సయ్య, జిట్ట గౌతంమహావీర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ అటెండర్‌కు దక్కిన ఉత్తమ ప్రశంసాపత్రం



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూర్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో సుమారు 15 ఏళ్ల నుంచి అటెండర్ గా పనిచేస్తున్న లక్ష్మి తన విధులను రెగ్యులర్ గా నిర్వహిస్తున్నారు. విధులలో రెగ్యులర్ గా నిర్వహించడం లక్ష్మి పనితీరును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ గుర్తించి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని కేజీబీవీ యాజమాన్యానికి ప్రశంస పత్రాన్ని పంపించారు. ప్రశంస పత్రాన్ని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ యాదమ్మ లక్ష్మికి శనివారం అందజేశారు. తన విధుల పట్ల ఉన్నతాధికారులకు తెలియజేసి తనకు ప్రశంస పత్రాన్ని అందించిన ఎస్ఓ యాదమ్మ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలాస్, ఉపాధ్యాయ బృందానికి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, ఇంచార్జీ ఎంఈవో టి.సత్యనారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కస్తూరి పార్వతమ్మ, కస్తూరి శివప్రసాద్ ఆధ్వర్యంలోని కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత కస్తూరి శంభయ్య జ్ఞాపకార్థం ఎస్ఎస్సీలో స్కూల్ ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన జి.చందన, కె.సందీప్‌లకు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ ర్యాంకర్ చందనకు రూ.10,116, ద్వితీయ ర్యాంకర్ సందీప్‌కు రూ.5,116 ప్రైజ్‌మనీ అందించారు. బుజిలాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యంశర్మ ఇద్దరు విద్యార్థులకు రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ, ఏఎంసీ చైర్మన్ సీహెచ్.విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎ.ఉమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.